RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | ఆదివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 189 | జూన్ 22, 2025 | వెల : రూ.3-00



## యోగా ద్వారా మానసిక ప్రశాంతత

- యోగ పురాతన ఆధ్యాత్మిక అభ్యాసం
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**


యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో మిషన్ పరివర్తన్ యాంటీ డ్రగ్ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన యోగ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. యోగా అనేది పురాతన ఆధ్యాత్మిక అభ్యాసమని యోగా చేయడం ద్వారా మనసు, శరీరాన్ని ఏక దాటిపై తీసుకొని రావచ్చని అన్నారు. ముఖ్యంగా పోలీసు ఉద్యోగంలో యోగా అనేది చాలా అవసరం 24 గంటలు విధినిర్వహణలో అనేక సమస్యలు ఎదురవుతాయని, అలాంటపుడు మానసిక ప్రశాంతత కొరకు ప్రతి రోజు ఈ యోగా,ధ్యానం చేయడం ద్వారా ఆందోళన, వత్తిడి తగ్గి శరీరంలో నూతన ఉత్తేజాన్ని నింపుటకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అడిషనల్ ఎస్పీ రమేష్, నల్ల గొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీని వాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనంపై 233 ట్రాఫిక్ పెండింగ్ చలాన్లు

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తన సిబ్బందితో కలసి కాజీపేట చౌరస్తాలో వాహన తనిఖీ నిర్వహించారు. ఆ సమయంలో హన్మకొండ ప్రాంతానికి చెందిన అస్లం అనే వ్యక్తి వాహనానికి సంబందించి పెండింగ్ చలాన్లు తనిఖీ చేయగా ఏకంగా 233 ట్రాఫిక్ చలాన్లను పెండింగ్ లో ఉన్నాయి. ఈ చలాన్లు మొత్తం రూ.45,350 కావడంతో జరిమాన మొత్తం చెల్లించే వరకు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.



# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు
- తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచాం శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వేద న్యూస్, మహబూబాబాద్ ప్రతినిధి :**

పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి..సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో రూ.3 కోట్ల ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3500, ఇల్లందు నియోజకవర్గం గిరిజన ప్రాంతం అవ్వడంతో మరో వెయ్యి ఇండ్లు అధికంగా ఇచ్చినట్లు తెలిపారు. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం, రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేట లో రూ.3 కోట్ల 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు.




## పిజెఆర్ స్టేడియంలో ఘనంగా యోగా దినోత్సవం



## జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం..

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రదాత కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ జయశంకర్ సారు తెలంగాణ కోసం చేసిన త్యాగం,తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది అని, జయశంకర్ సార్ కేవలం ఒక విద్యావేత్త

మిగతా 4వ పేజీలో..

# ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగ

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వేద న్యూస్, వరంగల్ :**

మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగ అని, చారిత్రాత్మక ప్రదేశంలో యోగా చేయడం మన సాంస్కృతి గొప్పతనాన్ని గుర్తు చేస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్, పురావస్తు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ కోటలోని కీర్తి తోరణాల మధ్య దాదాపు 1000 మందితో నిర్వహించిన యోగ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్‌తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఈ సంవత్సరం 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగ ఫర్ వన్ ఎర్త్ - వన్ హెల్త్ అనే అంశంపై ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుం టున్నారన్నారు. యోగ విశిష్టత దాని ప్రాముఖ్యత దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి కలెక్టర్ వివరించారు. ఆధ్యాత్మిక అనుభూతికి ప్రతి ఒక్కరు యోగాను జీవనశైలిలో అలవర్చుకోవాలన్నారు. మన ప్రాచీన జ్ఞాన




సాంప్రదాయానికి యోగ నిదర్శనమని, ఆరోగ్యానికి జీవ ఔషధమని కలెక్టర్ తెలిపారు. తనువు మనస్సు ఆత్మను ఏకం చేసి సాధనమే యోగా అన్నారు. యోగా అనేది ఒక సంపూర్ణ జీవన విధానం అని మన ఆరోగ్యానికి మొన్న శ్రేయస్సుకు చాలా అవసరమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు యోగాకు ఉదయం కొంత సమయాన్ని కేటాయించి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో కలిసి యోగ ఆసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, పోశాల పద్మ స్వామి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ అనసూయ, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి,ఆయుష్ జిల్లా ఇంచార్జ్ మైదం రాజు, డిపిఆర్ఓ అయూబ్ అలీ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, సిపిఓ గోవిందరాజన్, డి బి సి డి వో పుష్పలత, తాసిల్దార్ లు నాగేశ్వరరావు, ఫణి కుమార్ , యోగా గురువు అమృతవల్లి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, పురావస్తు శాఖ అధికారి కృష్ణారెడ్డి, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఊరట..!

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శంషాబాద్ విమానాశ్రయంలో శనివారం ఉదయం వరంగల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను వరంగల్ కు తరలించారు. కమలాపూర్ మండలంలో గ్రానైట్ క్వారీ వ్యాపారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణలపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 308(2), 308(4), 352 కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మనోజ్ రెడ్డి అనే వ్యక్తి కమలాపూర్ మండలంలోని వంగపల్లిలో గ్రానైట్ క్వారీ నిర్వహిస్తున్నారు. హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తనను రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరించినట్లు మనోజ్ రెడ్డి భార్య ఉమాదేవి సుబేదారీ పీఎస్‌లో చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే సుబేదారీ పోలీసులు శనివారం తెల్లవారుజామున శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుతో సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట కొంత సేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కౌశిక్ రెడ్డి భార్య శాలిని రెడ్డి, కౌశిక్ సోదరుడు ప్రతీక్ రెడ్డి పలువురు బీఆర్ఎస్ నేతలు ఆయనను పరామర్శించేందుకు స్టేషన్ కి వెళ్ళారు. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. లాయర్ తో కలిసి పోలీస్ స్టేషన్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అలాగే బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి కూడా స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. దీంతో స్టేషన్ చుట్టూ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఇదెలా ఉంటే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో హాజరుపర్చారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు.

# యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**వేద న్యూస్,నల్గొండ/మిర్యాలగూడ:**

యోగాను జీవన విధానంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న ఎం.వి.ఆర్ కాన్సెప్ట్ పాఠశాలలో ఆయుష్ శాఖ,జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ, పతంజలి యోగ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక,మానసిక స్థిరత్వాన్ని సాధించవచ్చని,దీనికి తోడుగా సాత్విక ఆహారం,మంచి అలవాట్లతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు.

యోగ వల్ల ఆరోగ్యంతో పాటు, పనిపై శ్రద్ధ కలుగుతుందని,జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరు అల్పాహారం,జ్ఞానం,శారీరక శ్రమతో పాటు, మానసిక ప్రశాంతత అలవాటు చేసుకోవాలని,వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పని చేసినట్లయితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని అన్నారు. జిల్లా వైద్య




ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.ఈ సంద ర్భంగా విద్యార్థులు యోగ విన్యాసాలను ప్రదర్శించగా, కొంతమంది చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.అనంతరం జిల్లా కలెక్టర్ యోగా గురువులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేశారు.ఆర్డీవో అశోక్ రెడ్డి,ఇంచార్జ్ సిఈఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఆస్పత్రికి చెవిరెడ్డి

**వేద న్యూస్, విజయవాడ :**



వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన ఆయన జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే ఈరోజు (శనివారం) ఉదయం గుండెలో నొప్పిగా ఉందని చెప్పడంతో పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. ముందుగా జైలులో ఉన్న వైద్యులతో పరీక్షలు చేయించారు. ఆపై ముందస్తు జాగ్రత్తగా ఆయనను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజియోథెరపీలో మాజీ ఎమ్మెల్యేకు వైద్య పరీక్షలు నిర్వహించారు డాక్టర్లు. వైద్య పరీక్షలు పూర్తి అయ్యాయి. ఈరోజు సాయంత్రం వరకు వైద్యుల పర్యవేక్షణలోనే మాజీ ఎమ్మెల్యే ఉండనున్నారు. అయితే ప్రాణాపాయం ఏమీ లేదని.. సాయంత్రం వరకు పర్యవేక్షణలో ఉంచి మందులు ఇచ్చి పంపిస్తామని వైద్యులు చెబుతున్నారు. దీంతో ఈరోజు సాయంత్రానికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అధికారులు జిల్లా జైలుకు తరలించనున్నారు. ఇక ఈ కేసుకు సంబంధించి నిన్న (శుక్రవారం) విజయవాడ ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ వేశారు. చెవిరెడ్డిని ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు అదే సమయంలో చెవిరెడ్డి తరఫు న్యాయవాదులు కూడా బెయిల్ మంజూరు చేయాలంటూ పిటిషన్ వేశారు. అలాగే తనకు జైలు భోజనం పడటం లేదని ఇంటి నుంచి తెచ్చుకునేందుకు అనుమతి ఇవ్వాలని మరో పిటిషన్ దాఖలు చేశారు. వీటికి సంబంధించి సోమవారం (ఈనెల 23) విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణకు రానుంది.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో చేస్తున్న అమానుషమైన ఎన్ కౌంటర్ల పై సిటింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2026 మార్చి వరకు నక్సలిజాన్ని లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి ప్రకటించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. దేశంలో నిరుద్యోగాన్ని, దారిద్రాన్ని, అవినీతిని ,దోపిడీని నిర్మూలించడానికి ఆయన గడువు విధిస్తే ప్రజలు హర్షించేవారన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో వందలాది మంది మావోయిస్టు నాయకులను కార్యకర్తలను ఆదివాసీలను అత్యంత దారుణంగా కాల్చి చంపడం ఏం న్యాయమన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాలకేశవరావును ఆ తరువాత సుధాకర్, భాస్కర్ లను ఇటీవల అల్లూరి జిల్లా మారేడు పల్లి ప్రాంతంలో స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ గణేష్( చిట్యాల మండలం, వెలిశాల గ్రామం) తో పాటు మరో ఇద్దరిని పట్టుకొని కాల్చి చంపడం కిరాతకమన్నారు. మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించిన రాజకీయపార్టీలు,ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మేదావులు శాంతి చర్చలు జరపాలని ఆందోళనలు చేసిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడమేంటన్నారు. టెర్రరిస్టులచే భారత్ పై దాడి చేయిస్తున్న పాకిస్తాన్ తో చర్చలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలకు సిద్ధం కాకపోవడంలో ఆంతర్యం ఏమిటోనన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వెంకట్రాములు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమ రూపశిల్పి ప్రొఫెసర్ జయశంకర్

## -మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



తెలంగాణ సిద్ధాంత కర్త,మలిదశ రాష్ట్ర సాధన ఉద్యమ రూపశిల్పి ప్రొఫెసర్. కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి. మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ప్రొఫెసర్. కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి తిప్పనతో పలువురు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు పోరాడిన గొప్ప ఉద్యమకారుడు, సిద్ధాంతకర్త,మన తెలంగాణ కెసిఆర్ హాయములో చాలా శీఘ్రముగా అభివృద్ధి చెందుతుందని,ఇతరుల పాలనలో యాచించుకున్న మనం,మన పాలనలో శాసిస్తాం అని విద్యా, వైద్యం ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని,చెరువులను పునరుద్ధరణ చేసి పల్లెలను పచ్చని పంట పొలాలతో సశ్యశ్యామలం చేయాలని ఆకాంక్షించి తెలంగాణ సాధనలో,తెలంగాణ సాధన కొరకు ఉద్యమించిన ఉద్యమ కెరటం,ఉద్యమ స్ఫూర్తిని నింపిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తున్నామని అన్నారు. మీ బాటలో,తెలంగాణ సంపూర్ణ అభివృద్ధిలో బాగస్వాములం అవుతామని, మీ స్ఫూర్తిని మాగుండెలో ఫదిలంగా నిలుపుకుంటామని జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమములో ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి,ఎండి. ఇలియాస్ ఖాన్,ఎండి. మాజీద్,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,ఐల వెంకన్న,సాదినేని శ్రీనివాస రావు,గుడిసె దుర్గాప్రసాద్,నల్లగంతుల నాగభూషణం,ఎండి. షోయబ్ ఖాన్,జక్క నాగేశ్వర రావు, గంటా శ్రావణ్ రెడ్డి,పందిరి వేణు, గంగుల బిక్షం,చందు యాదవ్,పరిమి రామవతారం, ఆంజనేయులు,డొనేటి సైదులు,ఎలగుబెల్లి నాగరాజు,అశోక్ రెడ్డి,చదుర్ల శ్రీనివాస్,కనకయ్య,అరుణ్ కుమార్,సంతోష్ రెడ్డి,ఎస్డీ,నేరెళ్ళ శివ,కొర్రపిడత లింగరాజు,షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా భారతీయులకు దక్కిన గౌరవం

**వేద న్యూస్, డెస్క్:**



అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా విశాఖలో యోగాంధ్ర వేడుకలు ఘనంగా నిర్వహిస్తోంది ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా పలు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా తీసుకున్న ఏపీ ప్రభుత్వం యోగాలో పాల్గొనే వారి కోసం ఆర్కేబీచ్ నుంచి భీమిలి వరకు అనే కంపార్ట్‌మెంట్స్ ఏర్పాటు చేసింది. ఇక ఈ వేడుకల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి జనం భారీగా సంఖ్యలో జనం తరలివచ్చారు. ఇక ఈ కార్యక్రమంలో సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రజలందరికి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి యోగాను అందించిన ఆదియోగి, పతంజలికి నమస్కారాలు తెలిపారు. యోగాను ప్రపంచ వ్యాప్తం చేసిన దార్శనికుడు ప్రధాని మోదీ అని పవన్ కల్యాణ్ తెలిపారు. యోగా భారతీయులకు దక్కిన గౌరవమని అన్నారు. యోగాకు 175 దేశాల మద్దతు కూడగట్టిన శక్తి ప్రధాని మోదీదేనని పవన్ కల్యాణ్ కొనియాడారు.

# రేషన్ డీలర్ల పరీక్షల మార్కులను బహిర్గత పరచాలి

## - సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కి బీసీ నేతల విన్నపం

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**




మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్ల ఖాళీల కొరకు ఈనెల 18న మిర్యాలగూడ పట్టణంలోని కేవీఎం కళాశాల నందు పరీక్ష నిర్వహించడం జరిగింది. పరీక్షలో ఎవరెవరికి ఎన్ని మార్కులు వచ్చాయో బహిర్గత పరచాలని కోరుతూ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద మే 18న 30 గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్ల ఖాళీలకు పరీక్షలు రాశారని అందులో ఉత్తీర్ణులైన వారిలో మెరిట్ లిస్ట్ ఆధారంగా ఐదుగురిని ఇంటర్వ్యూకు సెలెక్ట్ చేశారని అన్నారు. మార్కుల యొక్క లిస్టును బహిర్గత పరచకపోవడంతో మిగతా అభ్యర్థులు అపోహ పడుతున్నారని కావున పరీక్ష రాసిన అభ్యర్థులందరి మార్కులను బహిరంగపరచాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు లింగంగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బంటు వెంకటేశ్వర్లు,సింగం నరేష్,ధోనీటి శేఖర్ పాల్గొన్నారు.

## ప్రమాదాలు పూర్తిగా నివారించేందుకు

# చర్యలు తీసుకోండి

**వేద న్యూస్, నెల్లూరు :**



జిల్లాలోని ఆత్మకూరు సమీపంలో ముంబాయి హైవేపై ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. చాలా మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు క్షతగాత్రులుగా నిలిచింది. ఆ ప్రాంతాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈరోజు (శనివారం) అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్టు - ముంబాయి జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని.. అధికారులతో స్వయంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర అధికారులతో కలిసి చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 2004 జూన్ నాటికి ఏడాది కాలంలో 22 ప్రమాదాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చేపట్టిన చర్యల వల్ల ఈ ఏడాది జూన్ నాటికి 10 ప్రమాదాలు జరిగాయని... ప్రమాదాలని పూర్తిగా నివారించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఆత్మకూరు సర్కిల్‌లో నాలుగు పోలీస్‌స్టేషన్‌ల కింద 2024లో 68 ప్రమాదాల్లో 37 మంది మృతిచెందారని.. ఈ ఏడాది 27 ప్రమాదాల్లో 16 మంది చనిపోయారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలో సాధ్యమైందన్నారు. భవిష్యత్తుతరాలకి ఆరోగ్య ఏపీని అందించే అవకాశం కలిగిందని అన్నారు. ఆదాయం లేని ఆలయాలకు దేవాదాయశాఖ నుంచి నెలకు రూ.10వేలు చొప్పున 5600 ఆలయాలకు ఇస్తున్నామన్నారు. మరిన్ని ఆలయాలను ఈ జాబితాలో చేరుస్తున్నామని... 481 ఆలయాలకు కూడా ఇస్తున్నామని చెప్పారు. అర్చకులకు గతంలో రూ.10 వేలు సంభావనని రూ.15వేలుకు పెంచామన్నారు. ఆలయాల కమిటీలు వేయడానికి రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలలోపు ఆదాయం ఉన్న వాటిని గుర్తించామన్నారు. కమిటీలో బ్రాహ్మణులు, నాయుబ్రాహ్మణలు ఉంటారన్నారు. పురాతన ఆలయాల పునర్నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. 600 మంది వేద పండితులకు నెలకు రూ.3వేలు చొప్పున ఇస్తున్నామన్నారు.

# 3 రోజులు వర్షాలే వర్షాలు

**వేద న్యూస్, డెస్క్:**

నైరుతి రుతుపవనాల విస్తరణ, బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్‌కు అలెర్ట్ జారీ చేసింది. వచ్చే మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కరిసే అవకాశం ఉందని వెల్లడించింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ - యానంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..

**- ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం**

శనివారం ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు - బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమ, ఆసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది.



# రేషన్ కార్డు కోసం లంచం

**వేద న్యూస్, డెస్క్:**

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిరోధించేందుకు అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా, కొందరు ఉద్యోగుల తీరు మాత్రం మారడం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే, బూర్గంపహాడ్ మండల తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న చిట్టెంశెట్టి నవక్రాంత్, ఒక వ్యక్తి బంధువుకు సంబంధించిన రేషన్ కార్డు దరఖాస్తును ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, కొత్త కార్డు జారీ కోసం ఉన్నతాధికారులకు పంపించేందుకు సహాయం చేస్తానని నమ్మబలికాడు. ఈ పని చేసిపెట్టడానికి రూ. 2,500 లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఈ విషయాన్ని తెలంగాణ ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాడు.

# సంపాదకీయం

## యుద్ధం.. దేశాధినేతల వైఫల్యాలకు అద్దం

యుద్ధాలు ఆగాలి, మనుషులు గెలవాలి, ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం ఉంటుందన్న జ్ఞానం మన నేతలకు తెలియదా? యుద్ధోన్మాదం ఎన్నో ఆశలను ఆశయాలను చిదిమేస్తున్నా, యుద్ధం పరిష్కరించిన సమస్య లేదని తెలిసినా నిత్యం రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు దేశాధినేతలు. యుద్ధం ప్రభావాలు విస్తృతంగా వ్యాపించి ఉంటాయి, దీర్ఘకాలికంగా లేదా స్వల్పకాలికంగా ఉండవచ్చు. సైనికులు యుద్ధాన్ని పౌరుల కంటే భిన్నంగా అనుభవిస్తారు. యుద్ధ సమయాల్లో ఇద్దరూ బాధపడుతున్నప్పటికీ, ముఖ్యంగా మహిళలు, పిల్లలు దారుణాలకు గురవుతున్నారు.గత దశాబ్దంలో సాయుధ పోరాటాలలో మరణించిన వారిలో రెండు మిలియన్ల మంది వరకు పిల్లలే. యుద్ధాలు విస్తృతమైన భావోద్వేగ మానసిక ఒత్తిడిని సృష్టిస్తాయి. ప్రతి ప్రాణం వెనుక ఒక తల్లి ప్రసవ వేదన ఉంది. జూన్ 2025లో ఇరానియన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ఇరాన్ ప్రతీకార క్షిపణి దాడులతో తీవ్రతరం అయిన ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం వినాశనానికి దారితీసింది. ఇరాన్‌లో 263 మంది పౌరులు, ఇజ్రాయెల్‌లో 24 మందితోసహా 657 మందికిపైగా మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు, స్థానభ్రంశం చెందారు. జి7 శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా శాంతి కోసం ప్రపంచవ్యాప్తంగా పిలుపునిచ్చినప్పటికీ సంఘర్షణ కొనసాగుతోంది. ఇరాన్- ఇజ్రాయెల్ వివాదం స్పష్టమైన కేస్ స్టడీగా ఉండటంతో, లోతైన అపనమ్మకం, సంకుచిత ప్రయోజనాలు, దేశీయ రాజకీయాలు, వ్యవస్థాగత వైఫల్యాలలో సమాధానం ఉంది. ఇజ్రాయెల్, ఇరాన్ అణు ఆశయాలను అస్తిత్వముప్పుగా భావిస్తోంది, నటాంజ్, ఫోర్డోలను లక్ష్యంగా చేసుకున్న 'ఆపరేషన్ రైజింగ్ లయన్' వంటి ముందస్తు దాడులను సమర్థిస్తోంది. ప్రతిగా ఇరాన్ ఈ దాడులను సార్వభౌమాధికార ఉల్లంఘనలుగా భావిస్తోంది.

టెల్ అవీవ్, హైఫా వంటి ఇజ్రాయెల్ నగరాలపై క్షిపణి దాడులను ప్రేరేపించింది. ఇరాన్ అణుబాంబును నిర్మిస్తున్నట్లు యుఎస్ నిఘా వర్గాలకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. అయినప్పటికీ హిజ్బుల్లా వంటి ప్రాక్సీలకు ఇరాన్ మద్దతు ఇవ్వడం ద్వారా ఇజ్రాయెల్ భయాలు తీవ్రతను పెంచాయి. దశాబ్దాల శత్రుత్వంలో పాతుకుపోయిన ఈ పరస్పర చర్య రెండు వైపులా దౌత్యంపై సందేహాస్పదంగా ఉంది. ఎందుకంటే ప్రతి ఒక్కరూ రాయితీలను బలహీనతగా భావిస్తారు. కఠినమైన దేశీయవర్గాలు తరచుగా రాజకీయ లాభం కోసం యుద్ధాన్ని కొనసాగిస్తాయి. ఇజ్రాయెల్‌లో అవినీతి ఆరోపణలు, గాజాపై విమర్శలను ఎదుర్కొంటున్న ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంకీర్ణం, యుద్ధం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టింది, దేశాన్ని ఏకంచేసింది. ఇరాన్‌లో కమాండర్ హెూస్సేన్ సలామి వంటి నాయకుల హత్య జాతీయవాదులను, పాలన విమర్శకులను కూడా సార్వభౌమాధికారం చుట్టూ తిప్పింది. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ఇవ్వడం, శిఖరాగ్ర సమావేశం నుంచి ముందస్తుగా నిష్క్రమించడంతోపాటు, సమష్టి దౌత్యానికి పరిమిత నిబద్ధతను సూచించింది. యూరోపియన్ నాయకులు గల్ఫ్ మధ్యవర్తుల ద్వారా అణు చర్చలకోసం ఒత్తిడి చేశారు. కానీ అమెరికా పరపతి లేకుండా, వారి ప్రయత్నాలు విఫలమవుతాయి. ఇరాన్‌తో జతకట్టిన రష్యా, చైనా బలమైన జోక్యం కంటే తమ సొంత ప్రయోజనాలకు రష్యాకు ఉక్రెయిన్, చైనాకు చమురు ప్రాధాన్యత ఇస్తారు. ప్రధాన శక్తులు పొత్తులు వ్యూహాత్మక లక్ష్యాలను సమతుల్యం చేస్తున్నందున ఈ విచ్ఛిన్నం ఏకీకృత చర్యను బలహీనపరుస్తుంది. శాంతి ప్రోత్సాహకాల కంటే ఆర్థిక వ్యూహాత్మక ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నప్పుడు యుద్ధాలు కొనసాగుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ నియంత్రణ, దాని ఇంధన మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడులు చమురు ధరలను పెంచాయి. ప్రపంచ మార్కెట్లను బెదిరించాయి.

ఇజ్రాయెల్‌తో ఇరాన్ వ్యతిరేక అక్షంలో భాగమైన సౌదీ అరేబియా వంటి గల్ఫ్ దేశాలు వివాదం విస్తృతమైతే ప్రతీకార చర్యలను ఎదుర్కొంటాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని భారతదేశం ఈ సమతుల్య చర్యకు ఉదాహరణగా నిలుస్తుంది. చాబహార్ నౌకాశ్రయం ద్వారా ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలను కాపాడుకుంటుంది. మోడీ తటస్థ వైఖరి -యుఎన్ / ఎస్‌సిఒ అమరికలను తప్పించుకుంటూ సంభాషణను కోరడం భారతదేశ ప్రయోజనాలను కాపాడటానికి లెక్కించిన ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ అది ధైర్యమైన మధ్యవర్తిత్వాన్ని పరిమితం చేస్తుంది. దేశాలు స్వార్థానికి ప్రాధాన్యత ఇస్తాయి, యుద్ధాన్ని ఆపడానికి సమష్టి సంకల్పాన్ని తగ్గిస్తాయి. అంతర్జాతీయ సంస్థల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ యంత్రాంగాలు తరచుగా శాంతిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయి. వీటోల ద్వారా అడ్డుకోబడిన ఐక్యరాజ్య భద్రతా మండలి, బైండింగ్ తీర్మానాలను ఆమోదించడానికి కష్టపడుతుండగా, అణుప్రదేశాలపై దాడులను ఐఎఇఎ ఖండించడం అమలులో లేదు. ఇరాన్‌ను ఖండిస్తూనే ఇజ్రాయెల్ ఆత్మరక్షణకు మద్దతు ఇవ్వడం - జి7 ప్రతిస్పందన దాని తటస్థత, క్షీణింపజేసే పక్షపాతాన్ని వెల్లడిస్తుంది. ఇరాన్‌లోని ఫరాబి హాస్పిటల్ ఇజ్రాయెల్‌లోని సోరోకా మెడికల్ సెంటర్‌పై దాడులు వంటి అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలు అదుపు లేకుండా పోతాయి. నిబంధనలు దెబ్బతీస్తాయి. పౌర రక్షణ పట్ల రెండు వైపులా నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. మానవ స్వభావం సైద్ధాంతిక విభజనలో భాగంలో, యుద్ధం మానవ ధోరణి కారణంగా కొనసాగుతుంది. దేశాధినేతలు సోషల్ మీడియా ధ్రువీకరించబడిన అభిప్రాయాలను ప్రతిబింబిస్తుంది. కొందరు ఇజ్రాయెల్ దాడులు వీరోచితంగా ప్రశంసించారు, మరికొందరు వాటిని ఖండించారు. ప్రచారం ద్వారా విస్తరించబడిన ఈ సరిదిద్దలేని భావజాలాలు రాజీని దూరం చేస్తాయి.

# మేక్ ఇన్ ఇండియా చైనాకే మేలు చేస్తోంది

**- కేంద్రం 'మేక్ ఇన్ ఇండియా' విఫలమైందన్న రాహుల్ గాంధీ**

**- ఈ పథకంతో భారత్ కన్నా చైనాకే ఎక్కువ ప్రయోజనమని ఆరోపణ**

**- తయారీ రంగం క్షీణించి, నిరుద్యోగం పెరిగిపోయిందని విమర్శ**

**- చైనా నుంచి దిగుమతులు రెట్టింపయ్యాయని, వస్తువులు తయారుచేయడం లేదని వ్యాఖ్య**



వేద న్యూస్, డెస్క్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని, ఇది పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ పథకం ద్వారా మన దేశం కంటే చైనానే అధికంగా లాభపడుతోందని ఆయన ఆరోపించారు. దేశీయంగా తయారీ రంగం కుంటుప డటంతో నిరుద్యోగం కూడా భారీగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ అయిన 'నెహ్రూ ప్లేస్'ను రాహుల్ గాంధీ సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న ఇద్దరు టెక్నీషియన్లతో ఆయన ముచ్చటించారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియోను తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్న రాహుల్, ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలపై తన అసంతృప్తిని వెళ్లగక్కారు. "మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంతో దేశంలో ఫ్యాక్టరీ రంగం ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. మరి అలాంటప్పుడు తయారీ రంగం ఎందుకు రికార్డు స్థాయిలో కనిష్ఠానికి పడిపోయింది? యువతలో నిరుద్యోగిత రేటు ఎందుకు ఇంతగా పెరిగింది? చైనా నుంచి దిగుమతులు రెట్టింపు ఎందుకయ్యాయి?" అంటూ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ కేవలం నినాదాలు ఇవ్వడంలోనే నిష్ణాతులని, సమస్యలకు పరిష్కారాలు చూపడంలో కాదని ఆయన ఎద్దేవా చేశారు. "2014 నుంచి చూస్తే, మన ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగం వాటా 14 శాతానికి తగ్గిపోయింది. నిజం చెప్పాలంటే, మనం వస్తువులను ఇక్కడ కేవలం అసెంబ్లింగ్ చేస్తున్నాం, దిగుమతి చేసుకుంటున్నాం తప్పితే, వాటిని పూర్తిస్థాయిలో తయారుచేయడం లేదు. దీనివల్ల, ఆ వస్తువులను తయారుచేస్తున్న చైనా లాభాల పంట పండించుకుంటోంది" అని రాహుల్ విశ్లేషించారు.

# ఆ సత్తా మాకు ఉంది

**వేద న్యూస్, డెస్క్:**



ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసే సత్తా ఇజ్రాయెల్‌కు ఉందని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దీమా వ్యక్తం చేశారు. ఫోర్డ్‌లోని భూగర్భ అణు కేంద్రంతో సహా ఇరాన్ న్యూక్లియర్ స్థావరాలపై దాడి చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు అమెరికా నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేవరకు వేచి చూడబోమని స్పష్టంచేశారు. ఇప్పటివరకు జరిపిన దాడులు కూడా అమెరికా ఆదేశాలతో చేయలేదని పేర్కొన్నారు. అయతుల్లా అలీ ఖమేనీ కారణంగా 3,500 సంవత్సరాల యూదు చరిత్ర అంతం కావడానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని తేల్చి చెప్పారు. ఇరాన్‌ను ఢీకొట్టే సామర్థ్యం ఇజ్రాయెల్‌కు ఉందని పేర్కొన్నారు. కీలకమైన లక్ష్యాలను ఛేదించగల సత్తా ఐడీఎఫ్‌కు ఉందని నెతన్యాహు స్పష్టం చేశారు. అయితే ఆపరేషన్ రైజింగ్ పేరుతో ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులకు తెగబడింది. తొలి రోజే అణు వ్యవస్థలకు చెందిన కీలక శాస్త్రవేత్తను ఐడీఎఫ్ హతం చేసింది. అంతేకాకుండా ఆదేశానకి చెందిన కీలక నేతలను కూడా మట్టుబెట్టింది. ఈ దాడులతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేస్తోంది. ఇజ్రాయిల్ రక్షణ వ్యవస్థ డ్రోమ్ ను చేధించుకొని పలు ప్రాంతాలపై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది. వారంరోజులపాటు పరస్పర దాడులతో ఇరుదేశాలకు ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతోంది.

# ఇజ్రాయిల్ దూకుడుపై ఆగ్రహం

**వేద న్యూస్, డెస్క్:**




ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే ముందస్తు దాడులకు పాల్పడిన ఇజ్రాయిల్ తీరును ఖండిస్తూ ఇరాన్ వ్యాప్తంగా శుక్రవారం ప్రదర్శనలు జరిగాయి. వందలు వేల సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి ఇజ్రాయిల్ పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ సంఘీభావాన్ని ప్రదర్శించారు. రాజధాని నగరం టెహరాన్, తబ్రిజ్, గిలాన్, ఇస్ఫాహన్‌లతో సహా దేశవ్యాప్తంగా పలు పెద్ద, చిన్న నగరాల్లో కనివినీ ఎరుగని రీతిలో భారీ ప్రదర్శనలు జరిగాయి. ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నా వాటిని లెక్కచేయకుండా ఈ ప్రదర్శనలు జరగడం విశేషం. టెహరాన్ యూనివర్శిటీలో శుక్రవారం ప్రార్ధనల అనంతరం పెద్ద సంఖ్యలో ప్రజలు ఇరాన్, పాలస్తీనా, హిజ్బుల్లా పతాకాలు చేబూని నినాదాలు చేయడం కనిపించింది. ఇజ్రాయిల్ దాడులను సమర్ధవంతంగా తిప్పి కొడుతూ ఇరాన్ ప్రతీకారంతో జరుపుతున్న దాడులను సమర్ధిస్తున్నామని వారు నినాదాలు చేశారు. ఇజ్రాయిల్ దాడుల వేళ దేశ ప్రజలంతా సమైక్యంగా వుండాలంటూ ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ పిలుపిచ్చిన నేపథ్యంలో కొంతమంది ఖమేనీ ఫోటోలను కూడా పట్టుకోవడం ప్రదర్శనల్లో కనిపించింది. మరికొంతమంది ఈ దాడుల్లో చనిపోయిన కమాండర్ల ఫోటోలను ప్రదిర్శంచారు. టెహరాన్ ప్రదర్శనల్లో ఇరాన్ చీఫ్ జస్టిస్ గులామ్ హుస్సేన్, ఐఆర్‌జిసి మాజీ కమాండర్ మేజర్ జనరల్ మహ్మద్ అలీ జఫరీ, పలువురు మంత్రులు, పార్లమెంట్ డిప్యూటీస్పీకర్ ప్రభృతులు పాల్గొన్నారు.

# గవర్నర్ పాత్ర - రాజ్యాంగ పరిమితులు

**వేద న్యూస్, డెస్క్:**

గవర్నర్ పాత్ర, అధికారాలు , రాజ్యాంగ పరిమితుల గురించి ఉన్నత మాధ్యమిక తరగతుల సిలబస్‌లో చేర్చనున్నట్టు కేరళ విద్యాశాఖ ప్రకటించింది. ముఖ్యంగా రాష్ట్ర గవర్నర్ అధికారిక పాత్ర..నిర్దేశించిన రాజ్యాంగ పరిమితులు సహా దేశ సమాఖ్య రాజకీయాల గురించి తెలియజేసే ప్రజాస్వామ్య, రాజ్యాంగ ప్రక్రియల గురించి విద్యార్థులు తెలుసుకోవడం సామాజికంగా అత్యవసరమని విద్యామంత్రి వి.శివన్‌కుట్టి శుక్రవారం మీడియాకి తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ముఖ్యమంత్రి, మంత్రి మండలి , అసెంబ్లీ, ప్రజల పట్ల వారి సమిష్టి బాధ్యతల గురించి యువత తెలుసుకోవాల్సివుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో భారతమాతగా పేర్కొంటూ ప్రదర్శించే సింహంపై కాషాయ జెండాతో ఉన్న మహిళ చిత్రానిన అధికారిక కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ప్రదర్శించడాన్ని నిరసిస్తూ కేరళ విద్యాశాఖ మంత్రి వి.శివన్‌కుట్టి వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర నిధులతో నడిచే యూనివర్సిటీల నిర్వహణలో ఛాన్సలర్‌గా జోక్యం చేసుకోవడం, అసెంబ్లీ తీర్మానించిన బిల్లుల ఆమోదానికి నిరాకరించడం , రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేయడం ద్వారా కీలక బిల్లులను ఆలస్యం చేయడం, రాష్ట్ర కార్యక్రమాల్లో రాజకీయ పార్టీల చిహ్నాలను ప్రదర్శించడాన్ని కేరళ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఆర్‌ఎస్‌ఎస్ సందేశాలకు కేంద్ర ప్రభుత్వం రాజ్‌భవన్‌ను వేదికలా మార్చిందని మండిపడింది.

# ట్రంప్ కంపెనీతో అంబానీ ఒప్పందం



**వేద న్యూస్, న్యూఢిల్లీ :**

వ్యాపారవేత్త రాజకీయ నేతగా మారితే తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవాలనే చూస్తాడు. ప్రజల్ని కూడా వినియోగవస్తువులుగా చూస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు తీసుకుంటారనడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్ష ఉదాహరణ. భారతదేశంలో తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడైన ముఖేష్ అంబానీతో రియల్ ఎస్టేట్ వ్యాపార విస్తరణ కోసం ఒప్పందం చేసుకున్నారు. ఈ విషయం డోనాల్డ్ ట్రంప్ వార్షిక ఆర్థిక నివేదిక ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నివేదికలో ట్రంప్ ఆర్గనైజేషన్ అందుకున్న విదేశీ లైసెన్సింగ్, అభివృద్ధి రుసుములను వెల్లడించింది. ట్రంప్ రియల్ ఎస్టేట్ సంస్థతో 10 మిలియన్ డాలర్ల (దాదాపు.86 కోట్లు)కు రిలయన్స్ సంస్థకు చెందిన '4ఐఆర్ రియాల్టీ డెవలప్‌మెంట్' సంస్థ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిలో అంబానీ ముంబయిలో తమ రాబోయే ప్రాజెక్ట్ కోసం 'ట్రంప్' బ్రాండ్ పేరును ఉపయోగించుకుంటారు. అయితే దీనిపై రిలయన్స్ సంస్థ మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ముఖేష్ అంబానీ, ఆ తర్వాత దోహాలో ఖతార్ ఎమిరేట్ నిర్వహించిన విందులో కూడా పాల్గొన్న విషయం తెలిసిందే.

# మరో 517మంది భారత్‌కు రాక

**వేద న్యూస్, న్యూఢిల్లీ :**

ఇజ్రాయిల్ -ఇరాన్ ఘర్షణల నేపథ్యంలో 517 మంది భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చారు. ఆపరేషన్ సిందులో భాగంగా భారతీయుల్ని తరలించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శనివారం తెలిపింది. తుర్క్మెనిస్తాన్‌లోని అష్గాబాత్ నుండి ప్రత్యేక విమానంలో భారతీయుల్ని తరలించాం. శనివారం ఉదయం 3 మూడు గంటలకు ఢిల్లీ విమానాశ్రయంలో ఆ విమానం ల్యాండ్ అయింది. వారంతా భారత్‌లోని స్వస్థలాలకు సురక్షితంగా చేరుకోనున్నారు' అని విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో ఇజ్రాయిల్-ఇరాన్ గగనతలాన్ని మూసివేశాయి. దీంతో ఆయా దేశాల గుండా విమాన రాకపోకలు నిలిచిపోయాయి. ఇరాన్ లో ఉన్న భారతీయులను క్షేమంగా ఇండియాకు తరలించడానికి..ఖమేని ప్రభుత్వంతో భారత్ ప్రభుత్వం చర్చలు సాగించింది. ఈక్రమంలో ఇరాన్ తన గగనతలం గుండా భారతీయులను తరలించడానికి అంగీకరించింది. దీంతో భారత్ సర్కార్ ఆపరేషన్ సింధు ద్వారా శుక్రవారం 1000మందిని భారత్ కు తరలించింది. తాజాగా మరో వందల మందిని ఇండియాకు రప్పించారు.

# అప్పుడే జయశంకర్‌కి అసలైన నివాళి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనునిత్యం పరితపించి,మన ప్రాంతా నికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి తన జీవితా న్ని ధారబోసిన మహనీయుడు ప్రొసెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా బ్రతికి ఎంతో మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు.అంకెలు,లెక్కలు ఆధారాలతో సహా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సహేతుకంగా వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచిన మహా మనిషి జయశంకర్ గారు అని అన్నారు. బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే జయశంకర్ కి అసలైన నివాళి అని లింగంగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, యర్రబెల్లి దుర్గయ్య,దోనేటి శేఖర్, జానపాటి రవి,బంటు సైదులు,సింగం నరేష్ యాదవ్,నక్క శేఖర్,కోలా యల్లయ్య పాల్గొన్నారు.



# గ్రంథాలయంలో భోజనం కల్పించడం అభినందనీయం

■ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ సహకారంతో మిర్యాలగూడ పట్టణంలోని గ్రంథాలయంలో 99 రోజు బోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈ మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ హాజరై మధ్యాహ్నం భోజనం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం మరియు పరిసర గ్రామాల నుండి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం చాలా సంతోషం అన్నారు.అదేవిధంగా వీరికి ఈ బోజన సదుపాయం అందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థిని,విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య, ట్రెజరర్ బి.యం.నాయుడు,సీనియర్ లయన్ లీడర్స్ ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి దంపతులు,క్యామా వెంకటేశం,కర్ర రాంరెడ్డి,సామా శ్రీనివాస్,మిట్టపల్లి విజయ్ భాస్కర్,శంకర్ రెడ్డి,ఆల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు లయన్స్ సభ్యులు,గ్రంథాలయ సిబ్బంది, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో పరివర్తన చెందాలి

**వేద న్యూస్, మరిపెడ :**

విద్యార్థులు నిత్యం యోగ సాధన చేయడం ద్వారా వారిలో పరివర్తన కలుగుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ప్రధానో పాధ్యాయులు అనంతరా వు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల చేత యోగాభ్యాసాలు, ప్రాణాయామాలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యోగ సాధన తో విద్యార్థులలో సమూల మార్పు తీసుకురావచ్చుని, వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ సంవత్సరం యోగ ఫర్ వన్ ఎర్త్ అండ్ వన్ హెల్త్ జరుపుకోనున్నట్లు వారు చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులందరూ యోగ సాధనం చేయడం ద్వారా శారీరక, మానసిక అభివృద్ధిని సాధించాలని కోరారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రసాదరావు, రమేష్ రెడ్డి, లెనిన్, సారయ్య, జహీదా, సురేష్, రాజకుమారి, అనిత, సుధ, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా యోగ దినోత్సవం

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ ఇబ్రహీంపట్నం మండ లం డబ్బ గ్రామంలో డబ్బా ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీ య యోగ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందీ స్కూల్ అసిస్టెంట్ అల్లకట్టు సత్యనారా యణ, యోగ ఆసనాలు వజ్రాసనం, వృక్షా సనం, ధనుర ఆసనం, సూర్య నమస్కారంలు చక్రాసనం, మొదలగు ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించడం జరిగింది.యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డబ్బ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లింగంపల్లి లక్ష్మి , డబ్బ సెక్రటరీ రాంపెల్లి రవళి, ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ , చిలుముల రాజేష్ , ఆడెపు నరేష్, అల్లాడి హరి ప్రసాద్, బొల్లు శంకర్, వేముల నర్సయ్య, అంగన్వాడీ టీచర్స్ సుందరగిరి గంగామణి, యాంసాని సంజీవ రాణి డబ్బ ఎ.ఎన్.ఎం. రాజమణి, మహిళా సంఘము సిఎ గౌతమి ఆశ వర్కర్లు జ్యోతి, రజిత విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి

■ నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి

**వేద న్యూస్, నాగర్‌కర్నూల్ :**

జిల్లాలోని ప్రభుత్వ బడులను బలోపేతం చే సేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్‌లో జేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరం పదో తరగతిలో 500కు పైగా మా ర్కులు సాధించిన జిల్లాలోని ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజే శారు. జేఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జ మ్ముల సతీష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పుర స్కార మహోత్సవానికి ఎంపీ మల్లు రవితో పా టు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ హాజరై వి ద్యార్థులకు అవార్డులను ప్రదానంచేశారు. మల్లు రవి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రూ.200 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంట ర్, జిల్లా లైబ్రరీలో డిజిటల్ లైబ్రరీగా మార్చడానికి ఏ ర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. అంతకు ముందు సీబీసీ మాజీ జేడీ లక్ష్మీనా రాయణ పదోతరగతి తర్వా త విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు ప్రే రణ ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్‌కుమా ర్, పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, జిల్లా బాలికా విద్యాధికారి శోభారాణి, ఎంఈవో భాస్కర్‌రెడ్డి, వందేమాతరం పౌండేషన్ వ్యవ స్థాపకుడు మాధవరెడ్డి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, కుర్మయ్య, పాల్గొన్నారు.




# పేదింటి ఆడపడుచులకు ప్రజాప్రభుత్వం చేయూత

**వేద న్యూస్, పెద్దకొత్తపల్లి, :**

పేద కుటుంబాల్లో ఆడపడుచుల వివాహం త ల్లిదండ్రులకు భారం కాకూడదని ప్రజా ప్రభుత్వం చేయూతని స్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం పెద్దకొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 80మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, పది మంది లబ్ధిదారులకు షాదీముబారక్ చె క్కులను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంత్రి పంపిణీ చేశారు. ముందుగా తహసీ ల్దార్ కార్యాలయంలో ఉన్న మహాత్మాగాంధీ వి గ్రహానికి, తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూ ల మాలలు వేసి నివాళు లర్పించారు. తహసీల్దార్ ఎం.శ్రీనివాసులు, మార్కె ట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ, మైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నా గపూరి విష్ణు, మాజీ ఎంపీపీలు సూర్యప్రతాప్ గౌడ్, వెంకటేశ్వర్‌రావు, మురళీధర్, సింగిల్ విండో మాజీ చైర్మన్లు గోపాల్‌రావు, లక్ష్మణరావు, దండు చంద్రయ్య, తగిలి కృష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా

# స్ట్రీడ్ ఫుడ్ ఫెస్టివల్

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల రైజింగ్ తెలంగాణ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెట్ పల్లి మునిసిపల్ కమిషనర్ టి మోహన్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మెప్మా భవన్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్ట్రీడ్ ఫుడ్ ఫెస్టివల్ ను మహిళ సమైక్య సంఘా సభ్యులు తయారుచేసిన వివిధ రకాల తినుబండరాలను సమైక్యాల వారిగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. సమాఖ్య సంఘ అధ్యక్షులు ఆర్పీలు స్టాల్లా నిర్వహణ చేశారు. సంఘ సభ్యులు చేసిన తినుబండరాలు రుచిగా శుచిగా ఉన్నాయని మునుముందు ఇలాంటి కార్యక్రమాలు భారీ మొత్తంలో జరపాలని కార్యక్రమానికి హాజరై కొనుగోలు చేసిన ప్రజలు మెప్మా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి,టి పి ఓ రాజేంద్రప్రసాద్ ,ఆర్ వో అజ్మతుల్లా బేగ్, టిఎంసి సోమిడి శివ,ఇంచార్జ్ ఎస్సై రత్నాకర్ ,అక్షయ్ కుమార్, రాజేందర్, అనిల్, మెప్మా రిసోర్స్ పర్సన్, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.






# ప్రైవేటు స్కూళ్ల ఫీజుల దోపిడిని అరికట్టాలి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

దామరచర్ల మండల కేంద్రంలో ఎంఈఓ బాలాజీ నాయక్‌కి ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ బిసి,ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,టిఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్ లు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని,ప్రవేట్ పాఠశాలలో పుస్తకాలు దుస్తులు టై బెల్టులు అమ్మకాలపై ఉక్కు పాదం మోపాలని,ప్రవేట్ పాఠశాలలు ఫీజుల కోసం సామాన్య ప్రజలను జలగల పిడుస్తున్నారని ఆరోపించారు. అధికారులు ప్రవేట్ పాఠశాలల దోపిడీపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు లావూరి రంగా నాయక్,మహేష్, సాయి,అశోక్,రమేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

**వేద న్యూస్, వీణవంక:**

వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన దాసారపు నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, సమాచారం తెలుసుకున్న నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి.. తన అనుచరుల (రాకేష్ అన్న సైన్యం) ద్వారా మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యం శనివారం రోజున అందజేశారు. రాకేష్ అన్న యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్, మాజీ సర్పంచు సుజాత లక్ష్మయ్య, మద్దుల ప్రశాంత్,నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డీ, బొంకూరి సమ్మయ్య, లక్ష్మారెడ్డి, మర్రి సంపత్, వికాస్, ఏసు, శ్రీనివాస్, స్వామి దాసు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

జమ్మికుంట పట్టణ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ గౌడ్

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణవాసులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎస్ రామకృష్ణ గౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానిక గాంధీ చౌరస్తా వద్ద చిరు వ్యా పారులతో మాట్లాడారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ.. తమ వాహనాల పార్కింగ్ క్రమ పద్ధతిలో చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా చిరు వ్యాపారులు పట్టణవాసులు సైతం సహకరించాలని పేర్కొన్నారు.

# జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం..

మొదటి పేజీ తరువాయి

మాత్రమే కాదు, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడు కూడా అని గుర్తు చేశారు. ఆయన తెలంగాణ రాష్ట్రం సాధించాలనే దృఢ సంకల్పంతో ఎన్నో సంవత్సరాలు కృషి చేశారన్నారు. తెలంగాణ ప్రజలందరిలో చైతన్యం నింపి,ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. ఆయన జీవితం మనందరికీ ఒక స్ఫూర్తి అని ఆయన ఆశయాలను కొనసాగించడానికి,తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడానికి మనమంతా కలిసి పనిచేయాలి సూచించారు. జయశంకర్ సార్ స్ఫూర్తి తో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిఒక్కరం భాగస్వా ములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొలి దశ మల్లి దశ ఉద్యమ నాయకులు,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పిజేఆర్ స్టేడియంలో ఘనంగా యోగా దినోత్సవం

**వేద న్యూస్, చందానగర్ :**

చందానగర్ లోని పిజెఆర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో యోగ అభ్యాసకులు పాల్గొని యోగ ప్రోటోకాల్ ను పాటించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్, తరిగొప్పుల స్వేత, జగన్నాథం, బోనకుర్తి విఠల్ లను అభ్యాసకులు ఘనంగా సన్మనించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అంటే వ్యాయామ ప్రక్రియ మాత్రమే కాదని అదొక జీవన విదానమని అన్నారు. ప్రాపంచిక ఆందోళనలను తగ్గించి మనిషికి ప్రశాంతతను ప్రసాదించే దివ్య ఔషదం యోగ అని అన్నారు. మనిషి ఆయుష్షును పెంచే సాధన ఏదైన ఉందంటే అది యోగా మాత్రమేనని అన్నారు. అనారోగ్యాల బారిన పడకుండా ముందే అప్రమత్తం అవ్వాలని, అందుకు నిత్యం యోగానే శరణ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో పలువురు చిన్నారులు యోగా విన్యాసలతో ఆకట్టుకున్నారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073